


# మార్పు

కుసుమ గిరిపేట సబ్ జడ్జి రఘునాథంగారి ఏకైక పుత్రిక. ఎం. బి. బి. ఎస్. మొదటి తరగతిలో ప్యాసైంది. ఇక మిగిలిందల్లా ఆమె ఆదర్శాలకు, ఆశయాలకు తగ్గట్టు కార్యరంగంలోకి ఉరికి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే! ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దేశాభ్యుదయం, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా మంచి 'మార్పు' తేవడానికి డాక్టర్లు నిర్వహించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని కాలేజీ జీవితంలో ఎంతో ఘాటుగా ఉపన్యాసాలిచ్చేది. మానవకోటికి ప్రధాన సమస్యలైన జీవన్మరణాలూ, రోగాలకు సంబంధించిన వృత్తి నవలంబించే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అత్యంత శ్రద్ధాసక్తులతో గుర్తించాలనీ, పదవులు, అధికారం, హోదా, ధనం మున్నగువాటికోసమై ప్రాకులాడకుండా నిస్వార్థమైన మానవసేవే తమ ధర్మంగా భావించి అహోరాత్రాలు కృషిచేసి ప్రశంసనీయమైన 'మార్పు' తేవాలని ఉద్బోధించేది అందులో సామాన్యజనుల యెడ, నిరుపేదలయెడ ప్రత్యేకమైన అసక్తి, జాలి వెల్లడిచేసేది.

## పి. నరసింగరావు

ఆమె ఉత్సాహానికి, ఆశయాలకు ప్రొఫెసర్లు తోటి సహాధ్యాయులు ఎంతో మెచ్చుకునేవారు. అయితే కొందరుమాత్రం "ఉపన్యాసాలకేం ఎన్నైనా ఇవ్వవచ్చు! కాని జీవితంలో ఇవన్నీ నిజంగా ఆచరణలో పెడుతుందా? ఒకవేళ అంత నిష్కల్మషంగా ఏ ఒక్కరో పాటుపడినా ఈ రోజులలో ఆదర్శాలూ, ఆశయాలూ కడవరకూ నిలిచి నెరవేరుతాయా?" అని సందేహాలు వెలిబుచ్చేవారు. ఇక కుసుమసహాధ్యాయిని, ప్రాణస్నేహితురాలు రాజ్యలక్ష్మి మాట సరేసరి. "ఆ ఆశయాలన్నీ మీ బావ విదేశాలనుంచి తిరిగివచ్చిందాకానే, ఆ తరువాత అతని కౌగిలిలో..." అని కొంటెగా ఏడిపించేది. కుసుమ కాస్త తీవ్రంగానే, "ఆ అవన్నీ పాతరోజులలో కట్టుకున్న గాలిమేడలు ఇంతకూ చూస్తావుగా? నేను వివాహం చేసుకుంటేగా!" అని ఖండించేది.

మనస్సులో ఇలాంటి అభిప్రాయాలు బాగా స్థిరపడబట్టే రఘునాథంగారు "చూడమ్మా, బావ విదేశాలనుంచి చదువు పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి వచ్చేడు. నీ చదువూ పూర్తయింది. ఈ మాఘంలో మీ వివాహం చేద్దామనుకుంటున్నా" అని అనేసరికి కుసుమకు మిన్ను విరిగి మీద పడ్డట్లయింది. నిజానికి ఆమెకు ఇదివరలో బావంటే ప్రాణమే. ఎంతో చనువుగా తిరిగేది. కాని చదువు పూర్తయ్యేసరికి కొంతవరకు మనస్సుకూడా మారింది. వివాహం చేసుకుంటే తన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు

వస్తాయేమోనని ఆమె భయం. అందుచేత మొండిధైర్యం తెచ్చుకుని, "అదేమిటి నాన్నా, ఇంతవరకూ చదివి, పెళ్ళిచేసుకుని ఇంట్లో కూర్చోమంటారా?" అంది.

ఈ మాట కుసుమనోటినుండి వెలువడుతుందని ఎన్నడూ ఊహించని రఘునాథంగారూ ఆయన సతీమణి రాధమ్మ, ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని నిర్ఘాంతపోయారు.

"అలా అయితే మరీ విడ్డూరం! ఇప్పటికే ఇరవై రెండు దాటేయి. ఇంకా ఎప్పుడు? ఏభై ఏళ్ళు వచ్చాకా చేసుకుంటావు?" అంది రాధమ్మ దవడలు నొక్కుకుంటూ.

"చూడు కుసుమా! ఈ మాఘంలో మీ పెళ్లి చేద్దామనుకుంటున్నాం. ఇక బావ, బాగా చదువుకున్నవాడు, పైగా నువ్వంటే ప్రాణం, అతనుమాత్రం నీ ఆశయాలకు అడ్డుపడతాడా?" అని కుమార్తెను ఒప్పించాలని రఘునాథంగారు శతవిధాల ప్రయత్నించారు. కాని ప్రయోజనం లేకపోయింది.

"క్షమించండి నేను ప్రస్తుతం వివాహం చేసుకోలేను" అని కుసుమ ఖండితంగా చెప్పివేసింది.

'సరే ఎవరి ఖర్మకు ఎవరు కర్తలు' అన్న వేదాంతంతో, 'పెద్దవాణ్ణి నేను చెప్పవలసింది చెప్పేను. తరువాత నీ ఇష్టం" అన్నారు. అంతే కాకుండా అప్పటికి విడుదలకు సిద్ధంగా ఉన్న బ్యాంకు డిపాజిట్లు ఏభైవేల రూపాయలు కుసుమపరం చేశారు.

భర్తమాటకు ఎదురాడని రాధమ్మ, కూతురు వివాహం మాని, స్వంత డిస్పెన్సరీ తెరవడం ఇష్టం లేకపోయినా, బయటకు గట్టిగా ఏమీ అనలేక కుసుమ మనస్తత్వంలో 'మార్పు' తెమ్మని, ఆమెను వివాహానికి సుముఖంగా చెయ్యమని భగవంతుని ప్రార్థించింది.

కుసుమ కొత్తగా డిస్పెన్సరీ తెరచినప్పుడు, మెడికల్ కాలేజీ అధ్యాపకులు, ఊళ్ళో మిగిలిన డాక్టర్లు, గవర్నమెంటు ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు వచ్చి రఘునాథం గారిని, కుసుమను అనేకవిధాల అభినందించేరు. కుసుమ ఆదర్శాలూ, ఆశయాలూ నిర్విఘ్నంగా నెరవేరాలని ఆశించేరు.

రఘునాథంగారి చెల్లెలుకొడుకు మధుసూదనరావు విదేశాలలో ఐదు సంవత్సరాలు ఇంజనీరింగులో ఉన్నతవిద్యనభ్యసించి ఇటీవలే స్వస్థలమైన విజయవాడ చేరుకున్నాడు. అక్కడనుంచి విశాఖపట్నం వస్తున్నానని మేనమామపేర తంతినిచ్చేడు. ఆనాడు రఘునాథంగారి సంతోషానికి మేర లేదు. ఆయన, రాధమ్మకూడా. అతను వస్తే కుసుమలో తప్పక 'మార్పు' వస్తుందని ఆశించారు. అందుకే కుసుమ ఇంటికిరాగానే అత్యంత ఉత్సాహంతో "అమ్మా, రేపు బావ వస్తున్నాడు" అన్నారు రఘునాథంగారు.

ఈ మాట కుసుమలో ఒక్కక్షణం అలజడిని కలిగించింది. ఇదివరలో బావతో చనువుగా తిరిగిన మాట వాస్తవమే. కాని ఇకమీదట కాస్త ఎడంగా ఉండాలి. నిజానికి తనకి ఇదో అగ్నిపరీక్ష. అయినా నిగ్రహాన్ని కోల్పోరాదు అని దృఢనిశ్చయం చేసుకుంది.

తన ప్రయత్నానికి నాందిగా "నాకు స్టేషనుకు రావడానికి బహుశా వీలుండదు" అంది ఆమర్నాడు రఘునాథంగారు, రాధమ్మ స్వంతకారులో స్టేషనుకు వెళ్ళి కాబోయే అల్లుణ్ణి వెంటబెట్టుకుని వచ్చేరు.

మధులో శారీరకంగానూ, మానసికంగానూ చాలా ఆరోగ్యకరమైన మార్పులు వచ్చేయి. ఇదివరలో అస్తమానం అతిగా మాట్లాడుతూ అందరినీ నవ్విస్తూ తాను నవ్వే మధు ఇప్పుడు మితభాషియై గంభీరంగా మసలడం నేర్చుకున్నాడు. అయితే స్వతహా కులాసాగా ఉండే స్వభావమేమో ఇప్పటికీ ఆ ఉత్సాహం తరుచు చిరునవ్వుద్వారా వ్యక్తమౌతూనే ఉంది.

ఇంటికివచ్చి అవశ్యాలన్నీ తీర్చుకుని, ఫలహారం, కాఫీ పూర్తయేసరికి పదిగంటలు కావొస్తూంది. రఘునాథంగారితో కబుర్లలోకి దిగేడు. రఘునాథంగారి ప్రోత్సాహం వలన, తన విదేశీ పర్యటనలోని విశేషాలూ, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలూ, ఆ దేశపు సిరిసంపదలు ఇలా ఒకొక్కటే సంక్షిప్తంగా చెప్పుకపోతున్నాడు.

రఘునాథంగారు అన్నీ ఉత్సాహంగా వింటూ "అయితే పాశ్చాత్యదేశాలు అన్ని విధాలా అంతపురోభివృద్ధి చెందడానికి కారణం ఏమంటావు?" అన్నారు నవ్వుతూ.

"అక్కడి ప్రజలలో కార్యదీక్ష, పట్టుదల హెచ్చు. వాళ్ళ దేశభక్తి కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో కన్పిస్తుంది. దేశాభివృద్ధికోసం అందరూ ఏకమై క్రమశిక్షణలో కష్టపడి చేస్తారు"

ఇంకా మధుచేత మాట్లాడించాలన్న దృష్టితో "అయితే మనకు దేశభక్తి లేదంటావా?" అన్నారు రఘునాథంగారు.

"లేదని కాదు. కాని ప్రజలలో చైతన్యం కార్యదీక్ష చాలాతక్కువ. కబురు చెప్పేవాళ్ళూ, విమర్శించేవాళ్ళే కాని నిజంగా ఉత్సాహంగా కష్టపడి పని చేసేవాళ్లు అరుదు. పైగా కులమతతత్వాలూ, పార్టీ రాజకీయాలూ పదవీ వ్యామోహం, లంచగొండితనం ఆశ్రిత పక్షపాతం, ఇవన్నీ కలిసి అభివృద్ధిని కుంటుపరుస్తున్నాయి. దానికితోడు తరచు, ప్రకృతి నిర్దాక్షిణ్యంగా విజృంభించి నానా భీభత్సం చేస్తూ మరింత దారిద్ర్యాన్ని తెచ్చిపెడుతోంది" అతని మాటల్లో బాధ వ్యక్తమౌతోంది.

"విదేశాలలో ఉండికూడా దేశ పరిస్థితులను బాగానే జీర్ణించుకున్నావు కాని ఇంతకూ ఏంచేస్తే బాగుపడుతుందంటావు"

"పరిస్థితులలో 'మార్పు' ఏఒక్కరి కృషివలనగాని లేదా కొందరి వ్యక్తులవలనగాని ఎన్నడూ ఆశించలేం. దేశం మొత్తంమీద ప్రజలందరూ ఏకమై, ఏకైక లక్ష్యంతో నీతి నిజాయితీలతో కష్టపడి పనిచేస్తే అతి కాలంలోనే అన్నిరంగాలలోనూ అభివృద్ధి వస్తుంది. దారిద్ర్యం తొలగిపోతుంది" అతని మాటలు నిశ్చలంగానూ, చాల గంభీరంగానూ ఉన్నాయి.

"ఏమౌతుందో నాయనా! స్వాతంత్ర్యం వచ్చి పన్నెండేండ్లు దాటినా ఇంతవరకూ దేశంలో తిండికి బట్టకు కొరత పోలేదు సరికదా, రానురాను సామాన్య ప్రజల బాధలు మరింత ఎక్కువౌతున్నాయి" రాధమ్మ మాటల్లో విసుగు, నిరాశా నిండుగా గోచరిస్తున్నాయి.

"ఈ సమస్యలు ఒక్కరోజులో తీరవి




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యాప్తునుకూర్చిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్ను, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్ను, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశిగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




మీ ఆరోగ్యమును, జీర్ణశక్తిని, బలమును పెంచు రుచికరమైన పానీయము.

తయారు చేయువారు

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.

—NVKR


# ★ మార్పు ★

కావు. కొన్ని దశాబ్దాలు ప్రజలంతా కలిసి అహోరాత్రులు బ్రహ్మాండమైన కృషి చేస్తే అప్పటికి అన్ని రంగాలలోనూ మంచి 'మార్పు' ఆశించవచ్చు...అంతేగాని ఉన్నట్టుండి బాధలు దారిద్ర్యం పోవాలంటే సాధ్యమౌతుందా?" అన్నాడు మధు.

అంతలో వంటమనిషి పిలుపుతో

"లేవండి భోజనాలకు పన్నెండు కావొస్తూంది" అని రాధమ్మ హెచ్చరించింది.

"కుసుమను రానియ్యండి" అన్నాడు మధు.

"ఆ...దానికోసం కూర్చుంటే అయినట్టే ఒకొక్కప్పుడు రెండూ మూడూ కూడా దాటుతుంది" అన్నారు రఘునాథంగారు కుర్చీలోనుంచి లేస్తూ.

"ఇందాక నేగా ఫలహారం చేసి కాఫీ తాగేను. నాకు ఆకలిగా లేదు. మీరు భోంచెయ్యండి" అన్నాడు మధు.

"కావాలంటే అతనికి మరోసారి కాఫీ ఇస్తా, దానీ ఉండనివ్వండి" అని రాధమ్మ వంటింట్లోకి బయలుదేరింది. ఆమె వెనకనే రఘునాథంగారూ వెళ్ళేరు.

* * *

హాల్లో ఒంటరిగా కూర్చున్న మధు ఆలోచనల్లో మునిగిపోయాడు. కుసుమ ఇంటర్ పాసై ఎం. బి. బియస్.లో జాయినయిన కొత్తల్లో ఆమెను చూచేడు. అంతే మళ్ళీ చూడలేదు. తను విదేశాలలో ఉన్నప్పుడు ఏ ఆరు నెలలకో, సంవత్సరానికో ఉభయులు జాబులు రాసుకున్నా వాటలో యోగక్షేమాలకు మినహా మరేవిధమైన ప్రాధాన్యత లేదు. ఒక్కసారి తన పర్సులోని కుసుమ ఫోటోను బయటకు తీశాడు. ఏకాలమైన ఆమె ఫాలభాగం, నిత్యం ఉత్సాహాన్ని, వెలుగును వెదజల్లే పెద్ద పెద్ద కళ్ళూ, బుద్ధి కుశలతను తెలియజేసే ఆనుపాదిముక్కు, నిండైన ఎఱ్ఱని పెదిమలు, బుగ్గలు, తనివి తీరా చూచి తృప్తిగా నవ్వుకున్నాడు. నిజానికి తన హృదయంలో హత్తుకుపోయిన ఆమె సుందర స్వరూపమే. విదేశాలలో తనను ఏ ఆకర్షణలకు లోను గాకుండా కాపాడింది. కుసుమ ఇప్పుడు చదువంతా పూర్తి చేసి బాధ్యతాయుతమైన లేడీ డాక్టరుగా పనిచేస్తుంది. ఆమెలో శారీరకంగానూ, మానసికంగానూ ఒకవిధమైన పరిపూర్ణత చేకూరి ఉంటుంది. పాతరోజుల్లో తనంటే ఎంత అభిమానపడేది! తాను శెలవులకు వచ్చినప్పుడల్లా ఒక్క క్షణమైనా వదలకుండా తనతో గడిపేది. ఆనాటి షికార్లు, సినీమాలూ, పిక్నిక్‌లు తలచుకుంటే ఒళ్ళుపులకరించింది. మరి అలాంటి కుసుమ తను వస్తున్నానని తెలిసికూడా ఇంతవరకూ రాలేదేమో! కొంపతీసి ఆమె మనస్తత్వంలో మార్పు వచ్చిందా? ఛ...ఛ...అదేమిటి. కుసుమ తనని ఎన్నడూ మరచిపోలేదు. మరి డాక్టర్లపనంటే నే అంత. విసుగూవిరామం లేకుండా రాత్రి పగలూ పని చెయ్యాలి! ఇంతకూ మధు నిరాశావాది కాడు. ఆశావాది.

ఇలా అంతులేని ఆలోచనలతో సతమతమౌతున్నాడు. అంతలో రఘునాథంగారు భోజనంచేసి 'త్రేక్' మని తేన్పుకుంటూ హాల్లోకి వచ్చేసరికి, మధు ఆలోచనలకు అంతరాయం కలిగింది. ఆయన వెనకనే రాధమ్మ కూడా వచ్చింది. మళ్ళీ ముగ్గురూ లోకాభిరామాయణంలోకి దిగారు.

మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో కారువచ్చి పోర్టికోలో ఆగింది. రేగిన ముంగురులతో బాగా అలసిన ముఖంతో కుసుమ లోనికివచ్చి మధు పక్కనే సోఫాలో కూర్చుంది.

ఒక్కనిముషం ఒకరొకరు ఆప్యాయంగా ఆశగా చూచుకున్నారు.

"క్షమించు బావా! అర్జంటు డెలివరీకేసు ఉండడంచేత స్టేషనుకు రాలేకపోయా" అంది కుసుమ గుమాలుతో ముఖం తుడుచుకుంటూ.

"ఇంత స్వల్ప విషయానికే క్షమాపణా?" అన్నాడు మధు చిరునవ్వుతో.

"అన్నట్టు బొంబాయిలో ఏదో మంచి ఆఫర్ వచ్చిందిగదూ?" అంది ఉత్సాహంగా.

"ఆ. నెలకు ఎనిమిదివందలు ఇస్తారు. మంచి ఉద్యోగమే. ఎక్సెప్ట్ చెయ్యడానికే నిశ్చయించా" అన్నాడు.

"ఎప్పట్లో జాయిను కావాలోయ్?" అన్నారు రఘునాథంగారు.

"ఈ నెలాఖరులోగా" అన్నాడు.

మంచి ఉద్యోగం మధుకు దొరికినందుకు రాధమ్మ మనస్సులో తృప్తిపడ్డా "అదేమిటయ్యా! ఏడేళ్ళకు పైగా విదేశాలలో గడిపి స్వదేశం తిరిగివచ్చి కొన్నాళ్ళైనా ఇంటివద్ద ఉండకుండా మళ్ళా బొంబాయిలోనా స్థిరపడడం?" అంది నిరుత్సాహంగా.

"వెళ్ళక ఏంచేస్తాడు? మనకు కావలసినపుడు రమ్మంటేమాత్రం మంచి అవకాశాలు వస్తాయా? తప్పక వెళ్ళవలసిందే" అన్నారు రఘునాథంగారు.

ఇంతలో వంటమనిషివచ్చి 'మూడు గంటలు కావస్తూంది. భోజనాలకు లెండని' హెచ్చరించడంతో కుసుమ మధు భోజనాలకు లేచేరు.

* * *

వివాహమైతే వెంటనే కుసుమకూ ఒదలచుకోలేదు. కాని కుసుమకు బావంటే అయిష్టం, పగ లేవుగా? అంచేత సద్యోకోసమైనా ముభావంగా ఉందామనుకొన్న తన పట్టు కొంత

52 వ పేజీచూడండి)

## ★ మార్పు ★

(16-వ పేజీ తరువాయి)

వరకూ పరిశీలించుకుని, మధుతో మాట్లాడక తప్పలేదు. సాయంత్రం నాలుగు గంటలకు కుసుమ, మధును తీసుకువెళ్ళి ఉత్సాహంగా డిస్పెన్సరీ అంతా చూపించింది. ఏర్పాట్లన్నీ బాగున్నాయి. రోగులకోసం ఏర్పరిచిన హాలులో ఆడా మగా, పెద్దా చిన్నా అందరూ కలిసి ఇంచుమించు పందముందదాకా కూర్చున్నారు. ఆస్పత్రిలో ఒక నర్సు, కంపౌండరు, ఇద్దరు నౌకర్లు పని చేస్తున్నారు.

"అయితే ప్రాక్టీసు చాలా బాగుందన్న మాట," అన్నాడు మధు తృప్తిగా.

"ఆ ఓమాదిరగా బాగానే ఉంది" అంది కుసుమ చిరునవ్వుతో.

"సరే అయితే ఆరుగంటలకు వస్తావు కదూ?"

"ఓ. యస్. తప్పకుండా" అని కుసుమ తన పనిలో నిమగ్నురాలయింది.

మధు యింటికి రాగానే "డిస్పెన్సరీ బాగుంది. మూడు నెలలలోనే ప్రాక్టీసు యింత అభివృద్ధి అయిందంటే మెచ్చుకో వలసిందే" అన్నాడు.

రఘునాథంగారు ఆయన అలవాటు ప్రకారము గంభీరమైన ఒక చిరునవ్వు నవ్వి మౌనముగా ఊరుకున్నారు.

రాధమ్మమాత్రం ఊరుకోలేక "ఫీజు అడగకుండా వైద్యంచేస్తే ఈరోజులలో ప్రాక్టీసు పెరగడాని కేముంది నాయనా?" అంది తన అక్కసు వెళ్ళబోసుకుంటూ.

"అంటే?" అన్నాడు మధు ఆశ్చర్యపోతూ.

"ఆ ఏముంది? ఫీజు యిచ్చినవాళ్ళు ఇచ్చినట్టు, లేనివాళ్ళు లేనేలేదు. తండ్రి గడించిన సొమ్ముతో కూతురు ధర్మాసుపత్రి నడుపుతోంది. అంది" వ్యంగ్యంగా.

"స్వంత ప్రాక్టీసు పెట్టిన మొదట్లో మరి ఆమాత్రం ఔదార్యం చూపెట్టక పోతే యెలా? ఆ తరువాత ఆదాయం దానంతటదే పెరుగుతుంది." అన్నాడు మధు.

"నేను అనేది అది కాదు" అని రాధమ్మ మళ్ళీ ఏదో చెప్పబోయినా మధుముందు ఈ విషయాల ప్రస్తావన అనవసరమని భావించి, రఘునాథంగారు 'పోనిద్దూ నీ కెందుకూ డబ్బుగోల' అని ఆమె ధోరణికి అడ్డుపడ్డాడు.

దాంతో ఆ ఇల్లాలు మూతి ముడుచుకుంది.

ఆ తరువాత మధు మేడమీదకు, రఘునాథంగారు షికారుకు బయలుదేరారు.

ఆరున్నర గంటలకల్లా బట్టలు వేసుకుని సిద్ధమై కుసుమ రాకకై నిరీక్షిస్తూ మధు పై డాబామీద స్తంభానికి ఆనుకుని నిల్చున్నాడు.

ఆనాడు పౌర్ణమి. ఆకాశంలో వెతికినా ఎక్కడా మేఘాలు లేవు. అదే సమయానికి కన్నుల పండువుగా చంద్రోదయ మవుతోంది. చల్లని బంగారు కాంతులను విరివిగా వెదజల్లుతున్న నెలరాజుని చూస్తే మధు మనస్సు సంతోషంతో ఉప్పొంగిపోయింది. దానికితోడు చల్లగాలికి డాబామీదకి పాకిన మాలతీలత పూల సౌరభ్యం మరింత ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. అతనిలో మధురమయిన ఆలోచనలు చెలరేగేయి. సముద్ర తీరాన నిర్జన ప్రదేశంలో, ఆ చల్లని వెన్నెలలో, కుసుమ ఒడిలో తల పెట్టుకుని, తియ్య తియ్యని కబుర్లతో హాయిగా, ఆనందంగా నిద్ర పోవచ్చు ననుకున్నాడు. ఆమె ఆదరణ సాన్నిధ్యం తనకు శాంతిని ప్రసాదిస్తుందని ఆశపడ్డాడు.

కాని ఎంతసేపటికీ కుసుమ రాకపోవడంతో నిరుత్సాహంతో క్రుంగిపోయాడు. ఎవరో అదేపనిగా తన చెవులలో 'వెన్నెలల సొగసంతా ఏటిపాలేనటరా' అని పాడి వేధించినట్లు బాధపడ్డాడు.

ఆనాడు కుసుమ ఇంటికి వచ్చేసరికి రాత్రి పదిగంటలు దాటింది. అసలు బీచికి వెళ్దామనుకున్న విషయమే ఆమెకు జ్ఞాపకం ఉన్నట్లు లేదు. ఇంటికి వచ్చినదగ్గరనుంచీ తాను అంత వరకూ హాజరైన సీరియస్ కేసులు. రోగుల బాధలు, టి.బి. నివారణకోసం వసూలు చేసిన నిధుల వివరాలూ, ఎంతసేపూ ఇవే కబుర్లు. మధు ఆమె ధోరణిలో 'మార్పు' తేవడానికి ప్రయత్నించేసినా ఆమె ఆ అవకాశం ఇవ్వలేదు. దాంతో విసిగి, కోపంతో త్వరగా భోజనం ముగించి పడక వేశాడు.

* * *

ఆ మర్నాడు ఉదయం ఏడుగంటల కల్లా రాధమ్మ, రఘునాథంగారూ, పది మైళ్ళ దూరంలో ఉన్న స్వంత మామిడితోట కాపు చూడడానికి వెళ్ళేరు.

మధు. కుసుమ హాల్లో కూర్చున్నారు. ఎలాగైనా మళ్ళీ భారిదనువు కల్పించు


## మీరు చదవ దగ్గవి

**జీవితరహస్యాలు:**– ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక గోప్యరహస్యాలున్నాయి. వెల రూ. 3-50.

**యువతి:**– యువతులను గురించి మీ రెప్పుడు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలమయం. వెల రు. 3-50

**సంతానం:**– దాంపత్య జీవితాన్ని గడుపుతూకూడా సంతాన నిరోధానికి 22 నవీన మార్గాలు. వెల. రు. 3-50.


**చేతిపనులు:**– సబ్బులు, స్నోలు, తల నూనెలు మొదలయిన 200 రకాల సరుకులు చౌకగా చేసుకొనే పద్ధతులు. వెల రూ. 3-50.

**ఆత్మజ్ఞానము:**– శరీరానంతరం ఆత్మనుగురించి, యిదివరకెవ్వరికీ తెలియనివి, పరిశోధకులు క్రొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల. రు. 2-50.

**ఉద్యోగదర్శిని:**– మన దేశంలోగల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రూ. 5.

**విద్యాదర్శిని:**– మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే చోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రు. 5.

పైవాటి రచన ఎ. యస్. మూర్తి M.A., సొమ్ముముందుగా పంపనవసరము లేదు. పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్రదేశ) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీ యింటికి పంపబడును. SWASTIK




నంజన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.

కుందామని దృష్టితో, ఖరీదైన తనఫ్లాష్ కెమేరాను తీసి "కుసుమా" అన్నాడు ఆమెకళ్లలోకి తియ్యగా చూస్తూ.

కుసుమ కొంచెం కళ్లు పెద్దవిచేసి ఎందుకన్నట్లు ముఖం పెట్టింది.

"తలకు స్నానంచేసి నే తెచ్చిన ఆకాశరంగు చీరకట్టుకుంటే నీకు ఫోటోలు తియ్యాలి" అన్నాడు.

"అయితే ఫోటోలుతీసే హాబీబాగా ముదిరిందన్నమాట"

"ఆ, నిన్ను చూచిన తరువాత ఒక ఆల్బం పూర్తిచేద్దామనిపిస్తూంది" అన్నాడు ఉత్సాహంగా.

"అబ్బ ఇవాళా? నాకు అసలేతీరిక లేదు. ఇప్పుడు లంకలపాలెం వెళ్లాలి. అక్కడ ఒక డిస్పెన్సరీ ఓపెన్ చెయ్యబోతున్నాం" అంది సగర్వంగా.


Statement about ownership and other particulars about newspaper

**ANDHRAPATRIKA Illustrated Weekly**

1. Place of Publication: 6&7, Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication: Every Wednesday
3. Printer's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1.
4. Publisher's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: (As above)
5. Editor's Name: Sri S. Sambhu Prasad
   Nationality: Indian
   Address: 29, Chamier's Road, Adyar, Madras 28.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital.

| NAME | ADDRESSES |
| --- | --- |
| 1. Mr. S. Sambhu Prasad | 29, Chamier's Road, Adyar, Madras-28. |
| 2. Mrs. S. Kamakshamma | Do |
| 3. Mr. S. Nageswara Rao | Do |
| 4. Mr. S. Radhakrishna | 6 & 7, Thambu Chetty Street, Madras-1. |

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(*Sd*) S. RADHAKRISHNA,

27-2-1960 Signature of Publisher.


మధు చాలా బాధపడ్డాడు.

అంతలోనే డి. ఎమ్. ఓ. రెడ్డిగారు కారులో వచ్చారు. ఆయన హాలులోకి వస్తూనే,

"ఏం కుసుమా! ఇంకా రెడీ కాలేదు? ఈ కలక్టరు అందరిలా కాదు. తొమ్మిదంటే సమంగా తొమ్మిదికి తయారౌతాడు, పద పద" అన్నారు

కుసుమ డి ఎమ్ ఓ గారిని మధును ఒకరికొకర్ని పరిచయంచేసి,

'అరగంటలో తయారైవస్తా. మీరు మాట్లాడుతూ కూర్చోండి' అని చెప్పి లోపలికి వెళ్లిపోయింది.

డి.ఎమ్.ఓ. మంచిస్ఫురద్రూపి. వయస్సు సుమారు ముప్పయి ఉంటుంది. మాటలో 'కుసుమవెరీఏంబిషస్ అండ్ హార్డ్ వర్కింగ్' ఐ లైక్ హర్ వెరీమచ్" అని అన్నారు.

మరో అరగంటలో కుసుమ టిప్‌టాప్‌గా తయారైవచ్చింది. డి ఎమ్.ఓ. తో కలిసి ఉత్సాహంగా ఆయన కారులో వెళ్లిపోయింది.

మధు మనస్సు పరిపరివిధాల పోయింది. అప్రయత్నంగానే అక్కడే పనిచేస్తున్న బంట్రోతు వెంకన్నను పిలిచి డి. ఎమ్. ఓ. గారికి వివాహమైందా అని అడిగేడు.

'లేదని' సమాధానంవచ్చేసరికి మరింత నిరుత్సాహపడ్డాడు.

ఆ సాయంత్రం "కుసుమా! సినిమాకు వెళ్దామా?" అన్నాడు.

అప్పటికే బావ అన్నదానికల్లా తను కాదని చెప్తున్నందుకు కుసుమ లోలోనే బాధపడుతుంది. అంచేత తప్పని సరిగా 'సరే' అంది. తీరా బయలుదేరేముందు అర్జంటు ఫోన్‌కాల్ రావడంనుంచి అనుకోకుండానే సినిమాకు వెళ్ళడం జరుగలేదు.

ఇలా రెండు రోజులు గడిచేయి. కాని మధు అనుకున్నవి, ఆశించినవి, ఏమీ జరుగలేదు. కుసుమకు ఒక్కక్షణం తీరిక ఉండదు. లంకలపాలెం డిస్పెన్సరీకి ఆనరరీ ఎసిస్టెంటు సర్జను, రెడ్‌క్రాసు సంస్థకు ఎసిస్టెంటు సెక్రటరీ, టి. బి. నివారణ నిధికి ట్రెజరరు, లేడీసక్లబ్బుకు వైస్‌ప్రెసిడెంటు. ఇవన్నీ కాక రాత్రీ పగలూ అన్న విచక్షణ లేకుండా ప్రాక్టీసు. ఇవన్నీ మధు గుర్తించినా, తనతో మునుపటివలె చనువుగా తిరగకపోవడానికి ఇదే కారణం కాదని ఇంకేదో ప్రబలమైన కారణం ఉండి ఉంటుందని నమ్మేడు. ఎన్నో ఆశలతో వచ్చిన మధు నేతి పరిపిగా పండిన పంట ఏదో కారణం చేత దక్కకుండాపోయిన కర్షకునిలా అయింది. అయినా మధు చాలా విశాల హృదయం కలవాడు, గంభీర స్వభావుడు.

ఆనాడు రాత్రి తొమ్మిదిగంటలకల్లా కుసుమ ఇంటికి వచ్చింది. రఘునాధంగారు ఏదో పుస్తకం చదువుకొంటున్నారు.

రేడియో వింటున్న రాధమ్మ వాల్యూం తగ్గించి "బావ రేపు ఉదయం వెళ్లిపోతాడుట" అంది ముక్తసరిగా.

"అదేమిటి అప్పుడే ఏం తొందర?" అంది కుసుమ.

"నువ్వు రాత్రి పగలూ, ఇల్లూ వాకిలీ అనకుండా, తేవగాలిపటంలా తిరుగుతూ, ఇక అతను ఉండలేకని బాధపడడం కూడా ఎందుకు? అంది.

కుసుమ ఆమె అంతర్యం గుర్తించి, మారుమాట్లాడకుండా స్టెతస్కోప్ సోఫాలో గిరవాటు వేసి టకటక జోడు చప్పుడు చేసుకుంటూ మేడమీదకు వెళ్ళింది.

ఏకాంతంగా ఏదో పత్రిక చదువుతున్న మధును చూసి కుసుమ తనకు తెలియకుండానే ఎందుకో బాధపడింది. తను ఐదు సంవత్సరాలక్రిందట బావతో ఎంత సరదాగా ఉండేదో, ఎన్ని ఆశలు కల్పించిందో గుర్తుకువచ్చి మనస్సు చివుక్కుమంది. కాని మళ్ళీ అలాంటి ఆలోచనలను త్రుటిలోనే తొలగించుకుని మామూలుగానే "ఏం బావా! రేపే వెళ్ళిపోతావా?" అంది అది తన విధాయకమని భావించి.

"ఆ వెళ్లాలి" అన్నాడు ముభావంగా.

"అదేమిటి బావా! తీరికలేక నేను నీతో సరదాగా గడపలేకపోయినంత మాత్రాన అలిగి వెళ్ళిపోవాలా?" అంది లాలనగా.

"అబ్బే అలాగని ఎవ్వరన్నారు? ఇంతకూ మనిద్దరం ఎందుకు సరదాగా గడపాలి?" అన్నాడు లేని నవ్వు తెచ్చుకొని.

ఆమాట కుసుమకు ఛెళ్ళుమని కొరడాతో కొట్టినట్లయింది.

కనీసం తనకు వివాహేచ్ఛ లేదనైనా చెప్పివేయడం న్యాయమని భావించింది.

అంచేత వళ్ళీ కలుగజేసుకుని "నీ వనక పోయినా నాకు తెలుసు. నీతో ఇదివరకులా సరదాగా గడపలేకపోతున్నా. నిజమే. కాని అంతమాత్రంలో నీవంటే ఇష్టం, అభిమానం లేదనికాదు. కేవలం తీరికలేకే."

"సరేలే ఇవన్నీ ఇప్పుడు ఎందుకు?"



# ★ మార్పు ★

శాస్త్ర కటువుగానే అన్నాడు.

"నువ్వు నన్ను అర్థం చేసుకోలేకపోతే నేనేం చెయ్యలేను. కాని నా ఆదర్శాలూ ఆశయాలూ నెరవేరేవరకూ, ప్రేమకు, వివాహానికి ప్రాధాన్యం ఇవ్వలేను."

"అయితే ప్రేమించుకుని పెళ్ళిచేసుకున్న వాళ్ళు అంతా తమ ఆదర్శాలను, ఆశయాలను తిలోదకాలిస్తున్నారంటావా?" అన్నాడు.

'దేశంలో దారిద్ర్యం తాండవిస్తోంది. సామాన్యప్రజలు తగిన వైద్యసదుపాయాలు లేక యమయాతన పడుతున్నారు. ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఓపక్క నుంచి పాపం పెరిగినట్టు జనాభా పెరిగి పోతోంది."

'అయితే?'

"ఇలాంటి క్లిష్టపరిస్థితులలో అనేకాలం కూడా యథాశక్తి సామాన్యప్రజలను సహాయం చెయ్యగద్దంటావా?"

"చెయ్యగద్దని ఎవరంటారు? కాని ఒక్క మాట గుర్తుంచుకో. ఇంతపెద్ద దేశంలో ఒక వ్యక్తి కృషి అనగా మహాసముద్రంలో నీటి బొట్టుతో సమానం. ఎంత ఉత్సాహమున్నా మనోవ్యక్తిని నీకోరికలు. సౌఖ్యాలను త్యాగం చేసుకొని, విశ్రాంతి విరామం లేకుండా ఎడతెరిపిగా అహోరాత్రాలు "ఆదర్శాలూ-ఆశయాలూ" అంటూ శ్రమపడక, శక్తిమించిన కార్యభారంతో సతమతమవడం అనవసరం. అవివేకం."

"అందుచేత నెంటనే వివాహం చేసుకుని పిల్లలను కంటూ కాపురం చెయ్యమంటావా?" అంది హేళనగా.

"ఎంతమంచి ఆదర్శాలుంటే మాత్రం యుక్తవయస్సులో స్త్రీకి దాంపత్యజీవితం, మాతృత్వం అవసరం లేదంటావా?"

"క్షమించు. ప్రస్తుతానికి ప్రేమకు, వివాహానికి ప్రాధాన్యం ఇవ్వలేను" అంది ఖండితంగా. ఈ వాదోపవాదాలవల్ల మధు మనస్సులో కొన్ని అనుమానాలు నివృత్తి అయి కొంత తేలికపడ్డా, ఆమె తనకు దూరంగా ఉండ నిశ్చయించినప్పుడు ఇక అక్కడవుండి మాత్రం ఏం లాభమని కాస్త ఆమెలో మార్పు తేవాలని భావించి, అమర్నాథ్ విజయవాడ వెళ్ళిపోయాడు.


ఒక సంవత్సరం తిరగకుండానే కుసుమ ప్రాక్టీసు విపరీతంగా పెరిగి, ఊళ్ళోని మిగిలిన డాక్టర్ల ప్రాక్టీసు బాగా దెబ్బతింది. వాళ్ళందరికీ కుసుమంటే ఈర్ష్యాద్వేషం పట్టుకున్నాయి. తనకు ప్రాణస్నేహితురాలైన రాజ్యలక్ష్మి మాత్రం ఇంకా ఎసిస్టెంట్ సర్జన్‌గా గవర్నమెంటు ఆసుపత్రిలో పనిచేస్తున్నా, డి. ఎం. ఓ. రెడ్డిగారిని వివాహం చేసుకోవడంనుంచి, ఇదివరకులా అంత సహాయపడలేకపోతోంది. అందుచేత మిగిలిన సంస్థలలోని కార్యభారమంతా హెచ్చుగా కుసుమ భుజస్కంధాలమీదనే నడుస్తోంది. ఇక ప్రాక్టీసు విపరీతంగా పెరిగినా, ఆదాయంమాత్రం బొత్తిగా క్షీణించింది. కుసుమ యథాశక్తిని సామాన్యప్రజలను సహాయం చెయ్యాలనుకుంది గాని కేవలం ధర్మాసుపత్రిని పెట్టి అందరికీ ఉచితంగా వైద్యం చెయ్యాలని ఎన్నడూ అనుకోలేదు. కాని సహజంగా మొహమాటస్తురాలూ, దయాదాక్షిణ్యాలుకలది కావడం మూలాన్న 'ఎవరినీ ఇంత ఇమ్మ'ని ఖండించేదికాదు. ఇవ్వలేనివాళ్ళను సరే అని ఊరుకునేది. అయితే ప్రజలలో న్యాయం, నీతి ఎకొద్దిమందిలోనో తప్ప ఇంకా ఆస్థాయికి పెరుగలేదు. అసలే పేదదేశం, దానికితోడు 'డాక్టరు మెత్తనైతే ముంతం మూడు కాళ్ళతో పరిగెడుతుంది' అన్నారు. ఆమె ఔదార్యం ధర్మబుద్ధి ఆధారం చేసుకుని ఫీజు ఇవ్వగలిగిన వాళ్ళుకూడా క్రమంగా తమకు జరుగుబాటు లేదనో, ఆర్థిక ఇబ్బందులలో ఉన్నామనో సొమ్ము చెల్లించడానికి వాయిదా వేసేవారు. దీనికితోడు కంపౌండర్లు, మిగిలిన సిబ్బంది ఏకమై కుసుమ కృషిని ఒకపక్క నుంచి పాడుచేస్తూనే, లోపాయకారీగా అవినీతిగా సొమ్ము చేసుకోవడం మొదలు పెట్టేరు. నెలకు డిస్పెన్సరీ క్రింద పదిహేను వందలు ఖర్చైతే వెయ్యిమూడు నాలుగు వందలలో వసూలవడం బ్రహ్మాండంగా ఉండేది. ఈ పరిస్థితులలో తండ్రి దగ్గర తీసుకున్న ఏభైవేలలోనూ మొదట ఆసుపత్రి ఆరంభించడానికి ఖర్చైన పాతిక వేలూ పోనూ మిగిలిన ఇరవై వేలు ఖాళీ అయ్యాయి. రాను రాను ఈ విషయం కుసుమకు అర్థమౌతున్నా మొదట్లో అలవాటైన ధారాళబుద్ధి మార్చుకోలేకపోయింది. ఇప్పుడు కావాలంటే మాత్రం ఎవరిని ఖండించి పుచ్చుకోగలదు?

ఇక లంకలపాలెం ఆసరరి పరువు పదపి మరీ విసిగిస్తుంది. ఆ ఊళ్ళో రెండుపార్టీలు. నిత్యం ఏదో తగవులు, కొట్లాటలు. దెబ్బలు తిన్నవాళ్ళకు సర్టిఫికేటు ఇస్తే ఒకబాధ, ఇవ్వకపోతే మరోబాధ. ఇలా ప్రాణం విసిగిపోయింది. ఇక రెడ్‌క్రాస్, టి. బి. నివారణ మొదలగు సంస్థలలోకూడా, ఊళ్ళో మిగిలిన డాక్టర్లు అంతా ఏకమై కుసుమకు సహాయం చెయ్యకపోవడంవలన కార్యభారమంతా ఒక్కతెమీద పడింది. వీటన్నిటికీ తోడు ఊపిరిసలపని ప్రాక్టీసు. అర్ధరాత్రిలేదు, అపరాత్రిలేదు, సామాన్యప్రజలు తీవ్రప్రజలూ వచ్చి ఆమెను బాధిస్తున్నారు.

క్రమంగా పరిస్థితులను అర్థం చేసుకుంటున్నా మొదట్లో ఎవరినైతే సామాన్య ప్రజలని అమితంగా జాలిపడేదో వాళ్ళను చూసి ఇప్పుడు అసహ్యపడుతూంది! కాని చెయ్యగలిగేదేముంది?

"మాతావా! కుసుమ ఇవ్వడం ఇష్టం లేకపోతే మరో సంబంధం చూసుకుంటారట" అని రఘునాథం గారు బావమరది నిష్ఠూ

## వివాహము



3-2-60 తేదీని విశాఖపట్నంలో శ్రీ కె. బి. వెంకటాద్రి (ప్రొప్రయిటరు రాజా సిల్కు స్టోర్సు) గారి కుమార్తె చి. సౌ. నిర్మలకు-శ్రీ బొడ్డు అచ్యుత రామంగారి కుమారుడు చి॥ అప్పల నరసయ్య బి. యస్. సి.కు ఇచ్చి "లక్ష్మీభవనం"లో వివాహం వైభవముగా జరిగెను.

రంగా వ్రాసినజాబు రాధమ్మకు చూపించాడు.

"అవును నిజమే. అతను బొంబాయిలో స్థిరపడి ఏడాది దాటింది, వయస్సా ఇరవైఏడు దాటింది. ఇంకా ఎంతకాలం మనకోసం కూర్చుంటాడు" అంది రాధమ్మ.

ఇంతలో కుసుమ వచ్చింది.

ఉత్తరంలోని విషయాలు సంగ్రహంగా తెలియజేసి "ఇకనైనా అధర్మానుస్రతి కట్టిపెట్టి పెళ్ళికి ఒప్పుకుని మామాటదక్కించు" అని రాధమ్మ ప్రాధేయపడింది.

నిజానికి కుసుమకు ఆస్పత్రంటేనే అసహ్యం పుట్టుకొస్తుంది. కాని మూసేస్తానని ఒప్పుకోవడానికి అభిమానం అడ్డు తగిలింది. అసలే మనస్సు చికాకుగా ఉందేమో ఆ చికాకులో మరింత మూర్ఖత్వం పెరిగింది. దాంతో "ప్రస్తుతం బావను వివాహం చేసుకోలేను. అంతగా కావాలంటే అతన్ని వేరొకరిని చూసిచేసుకోమని రాయండి" అని నిష్కర్షగా తెలియజేసింది. తననిర్ణయాన్ని తెలియజేసిన తరువాత ఏదోతప్పుచేసినదానిలా గబగబ అడుగులు వేసుకుంటూ భారమైన హృదయంతో మేడమీదకు వెళ్ళిపోయింది.

రఘునాథంగారు చాలా విచిత్రమైన వ్యక్తి. రాధమ్మ ఎంత మొత్తుకున్నా "చదువుకుని యుక్తవయస్సు వచ్చిన అమ్మాయికి నేను చెప్పగలిగేదేముంది? అనుభవంవల్ల లోకంలోని మంచిచెడ్డలు క్రమంగా అదే తెలుసుకుంటుంది' అని నిర్లక్ష్యంగా ఊరుకున్నారు.

ఆనాడే మధుపేర ఒకటి, బావమరిది శేషగిరిరావుగారిపేర మరొకటి ఎక్స్‌ప్రెస్ జాబులు వ్రాసి రఘునాథంగారు పడేశారు.

* * *

మంచంమీద పడుకుని ఆకాశంలోకి చూస్తూ కుసుమ తీవ్రంగా ఆలోచిస్తోంది. ఆమెలో మార్పువచ్చింది. ప్రపంచపు పోకడను అర్థం చేసుకుంది. కాని ఆమె బాధపడేదల్లా ఒక్కటే! తను బావను ద్రోహం చేసింది. అందులో ఆనాడు బావ అన్న మాటలు, "ఎన్ని ఆదర్శాలున్నా స్త్రీకి దాంపత్య జీవితం, మాతృత్వం అవసరం లేదంటావా?" అన్నప్రశ్న తరచు జ్ఞాపకం వచ్చి మరీ వేధిస్తున్నాయి. కాని చేతులు కాలక చెయ్యగలిగేదేముంది?

అంతలో "ఏం కుసుమా! మేం అంత కానివాళ్ళం అయిపోయామా! వారం రోజులనుంచి జ్వరంతో మంచంపట్టినా మాకు కబురు మాత్రం పంపేవుకాదు?" అన్నారు డి ఎమ్ వో రెడ్డిగారు, రాజ్యలక్ష్మి మేడమీదకువచ్చి కుసుమలేచి కూర్చుని,

"ఆ మామూలు జ్వరమేకదా అని అశ్రద్ధ చేశా" అంది తెలియజేయనందుకు లోలోన సిగ్గుపడుతూ.

కొంతసేపైన తరువాత "సరే నువ్వు మాట్లాడుతూ ఉండు. నేను క్రింద రఘునాథంగారిదగ్గర కూర్చుంటా" అని డి. ఎమ్. వో. గారు క్రిందకు వెళ్ళిపోయారు.

కుసుమ రాజ్యలక్ష్మి మిగిలారు.

రాజ్యలక్ష్మి కుసుమ తల ఆప్యాయంగా నిమురుతూ 'ఆయనకు ట్రాన్స్‌ఫరైపోయింది. ఈ నెలాఖరున వెళ్ళిపోతాం. నేనకూడా కొంతకాలం ఉద్యోగంమాని, విశ్రాంతి తీసుకోదలిచా" అంది.

కుసుమ ఎంతో బాధపడుతూ "అదేమిటి ఇంకా సంవత్సరమన్నా కాలేదు. ట్రాన్స్‌ఫరా?" అంది.

"నీకంతా తెలుసుకదా? ఆయన చాలా ఖరాగైన మనిషి. గంగనీళ్ళు రోగులకు ఇచ్చి మందులు కాజేస్తున్న కంపౌండరు కొమురాజును పనినుండి తొలగించారు. ఆసుపత్రివేళల్లోకూడా ఆస్పత్రికి సమంగా రాక స్వంతప్రాక్టీసు వెలిగిస్తున్న డాక్టరు వెంకట్రావును కఠినంగా శిక్షించారు. ఇలా పని చెయ్యనివాళ్లచేత పనిచేయించి ద్రోహులను నిష్పక్షికంగా శిక్షించడంనుంచి జిల్లాలోని సిబ్బందికి ఆయన చెడ్డవాళ్ళయ్యారు. ఆయన క్రింద పనిచేసేవాళ్ళందరూ కలిసి ఆయన్ను ట్రాన్స్‌ఫరు చెయ్యమని ఉమ్మడి మహాజరుపెట్టుకున్నారు. దీనికి కొందరు స్వార్థపరులైన పురప్రముఖులు చేయూతనిచ్చారు. దాని ఫలితమే ఈ ఆకస్మిక ట్రాన్స్‌ఫర్" అంది.

"నిజమే న్యాయంగా నడిచేవాళ్ళకు ఈ లోకంలో చోటులేదు" అంది కుసుమ.

"అవును కాని నువ్వు మీబావను చేసుకోనని ఖండితంగా చెప్పేశావని. ఆయనకుమరో సంబంధం స్థిరపడిందని నాతో చెప్పలేదేం?"

"ఆ విషయం అడక్కు. నన్నో మనిషి క్రింద జమకట్టకు. తల్లిదండ్రులను కష్టపెట్టేను. బావకు తీరని అన్యాయం చేశా. ఇప్పుడు కళ్ళు తెరిచి పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నా. కాని ఏం లాభం?" అని భోరున ఏడుస్తూ ముఖం తిప్పుకుని పక్కకు తిరిగింది.

తనపని ఇంత తేలిగ్గా ఫలిస్తుందని రాజ్యలక్ష్మి ఎన్నడూ ఊహించలేదు. కుసుమను ఓదారుస్తూ, "పిచ్చిపిల్లా నీవు ఏతప్పుపనీ చెయ్యలేదు. ఎందుకలా బాధపడతావ్? ప్రపంచానుభవం లేకపోవడంనుంచి, ఎంత చెప్పినా వినకుండా గాఢాంధకారంలో, అందులో పెనుతుఫానులో, ఒకకొవ్వొత్తిని వెలిగించి అంధకారం పోగొట్టడానికి ప్రయత్నించావు. చీకట్లు తొలగవు సరికదా! ఆ కొవ్వొత్తేఆరిపోతుందనిఈనాడు గుర్తించావు. అదేచాలు" అంది.

"నిజమే ఈనాటికి గుర్తించా. నాలో మార్పు వచ్చింది."

"అయితే మీ బావను చేసుకోడానికి అభ్యంతరం లేదుకదా?" అంది రాజ్యలక్ష్మి.

"అంత అదృష్టం కూడానా? నా మూర్ఖత్వానికి ఫలితంగా ఈ జన్మకు ఇలా ఉండిపోదలిచా."

"సరే అవన్నీ ఎందుకు? ఇకనైనా నేను చెప్పినట్టు వింటావా?" అంది.

కుసుమ 'సరే'నన్నట్లు తలవూపింది.

* * *

"ఆనాడు తప్పించుకున్నా ఈనాడు ఎక్కడికి పోతావ్?" అని తలస్నానం చేసి ఆకాశరంగుచీరకట్టుకుని చిరునవ్వుతో అపురూప సౌందర్యంతో మెరిసిపోతున్న కుసుమను మధు తన ఇష్టం వచ్చిన భంగిమలలో ఫోటోలు తీసి ఒక రీలు పూర్తిచేశాడు.


"నిజానికి ఈ అదృష్టానికి నేను తగనేమో! పాపం మీరు వివాహానికి ఇష్టపడి తీరా అన్ని ఏర్పాట్లూ అయినతరువాత నిరాకరింపబడిన ఆ అమ్మాయి ఎంతగా క్రుంగిపోతుందో?" అంది కుసుమ బాధగా.

"ఓ అదా, నీవు అప్పుడప్పుడు నిరుత్సాహంగా ఉండడానికి కారణం? అదంతా మేం పన్నిన వలలే, నీమనస్సు మారుతుందేమో నన్న ఆశతో," అని అంతరహస్యాన్ని బయట పెట్టేడు నవ్వుతూ.

"అమ్మ బ్రతికించావు. ఇక నాకు ఏ చింతా లేదు. హాయిగా మీసాన్నిధ్యంలో మీ సేవ చేస్తూ విశ్రాంతి తీసుకుంటా" అంది కుసుమ తృప్తిగా.

"పాపం డిస్పెన్సరీలోని సామానంతా రెడ్ క్రాస్ సంస్థకు ఎలాగూ ఇచ్చివేశావు కదా, హాయిగా విశ్రాంతి తీసుకుందామనుకుంటున్నావా! తీరిగ్గా కూర్చుంటే నీకు విశ్రాంతి ఉండదని నాకు తెలుసు. అందుకే బొంబాయిలో గవర్నమెంటు ఆసుపత్రిలో పిల్లల వార్డులో రోజూ మూడు గంటలు ఆనరరీ జాబ్ చేస్తావని ఒప్పుకున్నా; బొంబాయి వెళ్ళగానే నీవు జాయిన్ కావాలి" అన్నాడు.

"బావా, నిజంగా నువ్వు దేవతామూర్తివే" అని కుసుమ అతని పాదాలను స్పృశించి కళ్ళకు అద్దుకుంది. ★



బుద్ధులు చెప్పవలసిన పెద్దల పద్ధతులు చూచి కర్తవ్యం తెలక మధన పడిన పసివాడు — గోపి